కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ : వేగుళ్ల

ప్రజాశక్తి - మండపేట

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి పెరుగులంక వద్ద మట్టి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలను తుంగలోకి తొక్కి ఇసుక, మట్టిని దోచుకుంటున్నారన్నారు. దీని వల్ల లంక గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా న్యాయపోరాటంతో పాటు ప్రజాక్షేత్రంలోను ప్రత్యక్ష పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువల ఆధునికీకరణకు చర్యలు

సలహామండలి సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి - అమలాపురం

ఖరీఫ్ నాటికి పంట కాలువలు, డ్రెయిన్ల ఆధునికీకరణ పనులు చేపట్టాలని జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం తీర్మానించిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఖరీఫ్ సన్నద్ధత, రబీ దిగుబడులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయాలు, కాలువల ఆధునికీకరణ తదితర అంశాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలపై తీసుకున్న చర్యలను శాఖల వారీగా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువలు, డ్రెయినేజీ పూడికతీతలకు సంబంధించి కాలవ్యవధి తక్కువగా ఉన్నందున రూ.50లక్షలలోపు ఉన్న పనులను నామినేషన్ విధానంలో, రూ.50లక్షలకు పైబడిన పనులను షార్ట్ టెండర్ విధానంలో పూర్తి చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. గోదావరి సెంట్రల్ డెల్టా ఆధునికీకరణ నిధులు విడుదలయ్యాయన్నారు. రంగరాజు కోడు, దేశ కోడు డ్రెయినేజీ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉద్యాన పంటల్లో సస్య రక్షణ, క్రిమిసంహారక మందులు వాడకం తదితర అంశాలపై రైతులకు శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. చేపల చెరువుల కారణంగా వ్యవసాయ పొలాలు దెబ్బతినకుండా ఉండేలా మత్స్యశాఖ అధికారులు అనుమతుల విషయంలో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు జిల్లాలోని వివిధ దేవాలయాల కమిటీలకు కొబ్బరి కాయలు బల్కుగా విక్రయించేందుకు చర్యలు చేపడుతూ కొబ్బరి ఉత్పత్తులకు కనీస

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

మద్దతు ధర కల్పించాలన్నారు. డెల్టాలో మూడో పంటగా మినుములు, పిల్లి పెసర విత్తనాలను 50 శాతం రాయితీపై రైతుల అవసరాలు మేరకు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కౌలుదారు కార్డులున్న కౌలుదారు రైతులను గ్రామ సభల ద్వారా గుర్తించి పూచికత్తు లేని, వడ్డీరహిత రుణాలు అందించే నూతన విధానానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సహకారంతో పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనున్నారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకుల ద్వారా కౌలుదారునికి ఎటువంటి బకాయిలు లేవని ధ్రువపత్రాన్ని జారీ చేస్తారన్నారు. రుణ పరపతికి డాక్యుమెంటేషన్‌కు కూడా గ్రామసభ అనంతరం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పంట రుణాన్ని మంజూరు చేసిన పిదప 25 శాతం పంట వేయకముందు పంట సాగు చేసే సమయంలో మిగతా 75శాతం అందించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈ విధానం విజయవంతమైతే జిల్లా అంతటా జాతీయ బ్యాంకుల ద్వారా కూడా కౌలు రైతాంగానికి పంట రుణాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. పశుగ్రాసాన్ని సేకరించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాసుల తముకు మద్యమ్మలను చేయిస్తామన్నారు. డ్రెయినేజీలకు అడ్డంగా వేసిన క్రాస్ బండ్లను తొలగిస్తామన్నారు. ప్రభుత్వపరంగా చేపట్టిన పనులన్నింటినీ మూడో పార్టీతో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన తర్వాతనే బిల్లులు జమచేస్తామని స్పష్టం చేశారు. 2022లో సంభవించిన గోదావరి వరదల వల్ల పంట నష్టాలకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ రావాల్సి ఉందన్నారు. అరటి సాగుకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉందన్నారు. బొండాలు కొనుగోలుకు చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. లక్ష్యిత సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు మాట్లాడుతూ కలెక్టర్ ప్రత్యేక చొరవతో రబీ సీజన్లో పుష్కలంగా పంటలు పండి దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. పండిన ధాన్యానికి పౌరసరఫరాల శాఖ కనీస మద్దతు ధర కల్పించడంలో కీలకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెసి ధ్యానచంద్ర, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మోటూరి సాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జునరావు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎస్.సుధాసాగర్, మత్స్యశాఖ జెడి షేక్ లాల్ మహ్మద్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ ఏరువాక కోఆర్డినేటర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎంఎల్‌సి బొమ్మి

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం


విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంఎల్‌సి ఇజ్రాయిల్ తదతరులు

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. నంగవరంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాదిగ పొలిటికల్ జెఎసి నాయకులు తొత్తరమూడి బాబులు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రతి ఒక్కరూ విద్యకున్న విలువలను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. మాజీ ఎంఎల్‌ఎ చిల్లా జగదీశ్వరి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడాలని కోరారు. మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యులు సంపదరావు, ఎంపిటిసి సభ్యులు గిరిజాకుమారి, సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను పాల్గొన్నారు

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-రాజోలు

నూతన కార్యవర్గంతో నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్యాండ్, ఆర్కెస్ట్రా, సింగర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం గౌరవా ధ్యక్షుడు చుట్టుగుళ్ల సత్యనారాయణ కోరారు. గురువారం రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో కార్యవర్గం ఎన్నిక జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా చుట్టుగుళ్ల సత్యనారాయణ, అధ్యక్షునిగా శెట్టి విజయకుమార్, ఉపాధ్యక్షులుగా మొగలపు సుజాత, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కమల, ప్రచార కన్వీనర్‌గా కె.ఏసురత్నంతో పాటు కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ 45 ఏళ్లు దాటిన కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, రూ.25 లక్షలు ప్రత్యేక ఇన్సూరెన్స్, రుణ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వాములు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ మణికంఠ, బి.సునీత, జడ్డు శివ, కె.లోవరాజు, సుబ్బలక్ష్మి, అప్పారి బాబి, చుట్టుగుళ్ల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై టిడిపి కౌన్సిలర్ల నిరసన

ముమ్మిడివరం : సమస్యలను పరిష్కరించకపోవడానికి నిరసనగా టిడిపి కౌన్సిలర్లు పోడియం వద్ద నేలపై బైటాయించి నిరసన తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన గురువారం జరిగింది. నగర పంచాయతీలో 20 వార్డుల్లోనూ ఎలాంటి అభివృద్ధి జరుగలేదని, సమస్యలు పరిష్కారం కాలేదంటూ టిడిపి కౌన్సిలర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. నగర పంచాయతీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా చూస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లోవరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - అంబాజీపేట, ఉప్పలగుప్తం

వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తగా ఉండాలని సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు అన్నారు. వాకలగరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు గురువారం ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఎం గౌరీఈశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, హెల్త్ సిబ్బంది, ఆశావర్కర్లు, పీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి ఎల్లారమ్మ చెరువులో పూడిక తొలగిస్తున్న ఉపాధి కూలీలకు గురువారం ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్, పారాసిటమాల్ టాబ్లెట్లను జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు అందించారు. ఎండ వేడిమికి తగిన జాగ్రత్తలు తీసుకుని పనులు చేయాలని జడ్‌పిటిసి సభ్యులు సంపదరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యులు దోనిపాటి బాలమ్మ, సిహెచ్ఒ జి.చైతన్య ప్రమీల, ఎఎన్ఎం పి.రాధా సలూజ, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ముళ్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకానికి నాంది

ప్రజాశక్తి - ఆలమూరు

నవరత్నాలతో సిఎం జగన్ ఆంధ్ర రాష్ట్ర నవశకానికి నాంది పలికారని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చెముడులంకలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం వైసిపి మండల కన్వీనర్, స్థానిక సర్పంచ్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటి అమలుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. భవిష్యత్తులో మరింత మేలు జరగాలంటే వైసిపిని మరోమారు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, కర్రి నాగిరెడ్డి, డి.వెంకటేశ్వరరావు, జి.రాంబాబు, ఎన్.సత్యనారాయణ, ఎ.వీర్రాజు, టి.రాంబాబు, డి.చంటి, డి.శ్రీను, ఎస్.శ్రీను, ఎంపిడిఒ జాన్ లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు

ప్రజాశక్తి-రావులపాలెం

క్రీడల్లో రాణించడం ద్వారా వారికి మంచి గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు లభిస్తుందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వివిధ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు ఎంఎల్ఎను గురువారం కలిశారు. ఈ సందర్భంగా కోచ్ టి.అబ్బులు విద్యార్థుల ప్రతిభను ఎంఎల్ఎకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో అండర్-12, 14, 17, 19 విభాగాల్లో రావులపాలెం విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చారన్నారు. పలివెల ఈశాశ్రీ, బి.సూర్యకార్తీక్, మెండ వివిక్త దేవి గోల్డ్ మెడల్స్, కర్రి శాన్వి రెడ్డి, పట్టా జస్వంత్, బద్ద వీరవేణి, మెండ సూర్యఫణిందర్, కర్రి జిత్విన్‌రెడ్డి, బొక్క లతిక్, టిఎల్.సందీప్‌కిరణ్, నాగులకొండ శ్రీసాయిరేవంత్ సిల్వర్ మెడల్స్, రొట్టె చందు బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు. వీరిని ఎంఎల్ఎ అభినందించారు. అలాగే సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగమోహన్‌రెడ్డి, సిఆర్‌సి జనరల్ సెక్రెటరీ కర్రి అశోక్‌రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, తదితరులు అభినందించారు.

ఇంటికి చేరిన ఇంటర్ విద్యార్థి

ప్రజాశక్తి - మండపేట

పరీక్షలో ఫెయిల్ అవుతానని భయంతో బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇంటర్ విద్యార్థి గురువారం ఉదయం ఇంటికి చేరాడు. స్థానిక వల్లూరి వారు వీధికి చెందిన నూని రాంబాబు కుమారుడు ప్రశాంత్ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. పరీక్ష ఫెయిల్ అవుతానని భయంతో ఫలితాలు రానున్న మూడు గంటల ముందే ఇంట్లోని రూ.9వేల నగదు, నాలుగు జతల బట్టలతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. విద్యార్థి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రచారం చేయడంతో రావులపాలెంలో అతని ఆచూకీ తెలియడంతో ఇంటికి తీసుకొచ్చారు.

టిడ్కో గృహాల వద్ద 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి - మండపేట

స్థానిక టిడ్కో గహాల సముదాయం వద్ద జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలు వివరించారు. ప్రభుత్వంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్‌బాబా, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, జెసిఎస్ కన్వీనర్ యారమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్లు కొవ్వాడ బేబి, శెట్టి కళ్యాణి, నీలం దుర్గ, మొండి భవాని, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

దీప్తి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు దీప్తి, నగరం సాయి దీప్తి జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని చైర్మన్ డివివి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక కళాశాల ప్రాంగణంలో గురువారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎంపిసి విభాగంలో చిట్టినీడి నవ్యగాయత్రి 981 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గుండాబత్తుల విజయ 976, కుల్సుం జహారా 973, నల్లా నాగదుర్గ 970, గెద్దాడ మనీషా 959 మరో 20 మందికి 900 పైన మార్కులు వచ్చాయని చెప్పారు. బైపిసిలో కుసుమ షైనీ 949, దాసరి స్నేహశ్రీ 940, అతియా జైనాబ్ 939, సిఇసిలో యార్లగడ్డ షారోన్ రోజా 969, హెచ్ఇసిలో కొండేపూడి ప్రియాంక 938 మార్కులు సాధించి ఫలితాల్లో సత్తా చాటారని చెప్పారు. సాయిదీప్తి ప్రిన్సిపల్ జె.శివప్రసాద్, అధ్యాపక సిబ్బందిని ఆయన అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య సత్తా

ప్రజాశక్తి - మండపేట

కృష్ణతులసి, 991 మార్కులు

ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల డైరెక్టర్ చిర్ల జె.సుబ్బిరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో సత్తి కృష్ణతులసి 991 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఎస్ఎన్.ప్రసన్న 986, చిర్ల సుస్మితారెడ్డి 986 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో ఎ.వినియ 986, పెద్దింశెట్టి సుమలత 985 మార్కులు, ఎంఇసిలో తోట లక్ష్మిప్రియసాత్విక 981 మార్కులు సాధించారన్నారు. 979కి పైగా మార్కులు 14 మంది సాధించి విజయ కేతనం ఎగరవేశారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ కృష్ణదీపక్‌రెడ్డి, జె.సుబ్బిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

శ్రీ సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఇంటర్ ఫలితాల్లో అంగర శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో కొండెపూడి నాగదుర్గ 457 మార్కులు సాధించింది. సిఇసి విద్యార్థి పైడి ధనలక్ష్మి 439 మార్కులు సాధించింది. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో గుడిమెట్ల పూర్ణచంద్రిక 986, మోటుపల్లి మాధవిప్రసన్న 980, చోడిశెట్టి సాయిచంద్రకళ 979 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో గొల్లపల్లి మౌనిక 958, సిఇసిలో గంగుల దివ్య 955 మార్కులు సాధించారు. వీరిని శ్రీ సిద్ధార్థ కళాశాల చైర్మన్ వాకా దివ్య శేఖర్, కరెస్పాండంట్ వి.రాజా, అధ్యాపకులు, అభినందించారు.

ఇంటర్‌లో విద్యాధర్ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

జూనియర్ ఇంటర్‌లో యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు కుమారుడు శ్రీసాయి విద్యాధర్ అత్యుత్తమ ప్రతిభను కనబర్చాడు. 470 మార్కులకు 464 మార్కులను సాధించాడు. విద్యాధర్ విజయవాడ శ్రీచైతన్యలో చదువుతున్నాడు. క్యాంపస్ టాపర్‌గా నిలిచాడని శ్రీనివాసరావు తెలిపారు. విద్యాధర్ పతో తరగతిలో 585 మార్కులతో ఉత్తీర్ణుడు అవ్వడమే కాకుండా పాలీసెట్‌లో 35వ ర్యాంకు సాధించాడు.

విజ్ఞాన్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - మండపేట

జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల డైరెక్టర్ గణేష్‌చౌదరి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో యార్లగడ్డ జానకి 987, శ్రీపతి భార్గవి 985, బైపిసిలో దుగ్గిరాల రమ్యశ్రీ 982, సిఇసిలో దేవగుప్తపు నాగకళ్యాణి 961 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపిసిలో తడాల సాయి సురేష్ 454, సిద్ధాంతపు శ్యాంనాగప్రసాద్ 454, సిఇసిలో చవటపల్లి పవన్‌వెంకటేష్ 439, బైపిసిలో ఇర్లపాటి సంజన 412 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబర్చారని ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ బాబి, డైరెక్టర్ గణేష్ చౌదరి, తల్లిదండ్రులు అధ్యాపక బందం అభినందించారు.

వై.జానకి, 987

విద్యా వికాస్ జయకేతనం

ప్రజాశక్తి - మండపేట

శ్యామలమణి, 985

ఇంటర్ ఫలితాల్లో విద్యా వికాస్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపల్ టి.దుర్గారావు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో పి.శ్యామలమణి 985, బైపిసిలో ఎన్.లక్ష్మీదీపిక 984, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో వి.జ్యోతి 457 మార్కులు, సిఇసిలో సిహెచ్.యోగశ్రీదుర్గ 445 మార్కులు సాధించారని తెలిపారు. వీరిని ప్రిన్సిపల్ టి.దుర్గారావు, అధ్యాపకులు అభినందించారు.

దళితులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

రాష్ట్రంలో రద్దు చేసిన దళితులకు సంబంధించిన పథకాలను వెంటనే పునరుద్ధరించాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ ఎస్.శ్రీనివాస్‌కు వినిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ఇతర వర్గాలతో పాటుగా దళితులకు అందుతున్నాయని, అయితే రాజ్యాంగ బద్ధంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్ల నుంచి ఏ ఒక్క దళితుడికి ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో లబ్ధి చేకూరలేదన్నారు. సబ్‌ప్లాన్ నిధులు దళితుల అభివృద్ధికి వినియోగించక పోవడం చాలా దుర్మార్గమన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ బద్ధంగా దక్కాల్సిన నిధులు, హక్కులు, రాయితీలు, ఇతర సంక్షేమ పథకాల పునరుద్ధరణ కోసం దళిత ప్రజా ప్రతినిధులు మాట్లాడాలన్నారు. దళిత సంఘాలు, ఎస్, ఎస్‌టి సంక్షేమ సంఘాలు రాజకీయాలకతీతంగా రద్దయిన పథకాల పునరుద్ధరణ కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడికుదురు మండల అంబేద్కర్ యువజన సంఘ పూర్వపు అధ్యక్షులు, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ చిలకపాటి శ్రీధర్, బిఎస్‌పి మండల పూర్వపు అధ్యక్షులు కాకర విశ్వనాథం, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు తెన్నేటి నాగేశ్వరరావు, విశ్రాంత సివిల్ సప్లై అధికారి బుడితి గోపాలకృష్ణ, చింతలపల్లి అంబేద్కర్ యువజన సంఘ నాయకుడు బత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ముమ్మిడివరం ప్రభుత్వ కళాశాల సత్తా

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఉమ్మడి తూర్పుగోదావరిలోని ప్రభుత్వ కళాశాలల్లో రెండో స్థానంలో నిలిచింది. జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ ఏసుబాబు తెలిపారు. సీనియర్ బైపిసిలో గుబ్బల గీతా మల్లేశ్వరి 949, కామాడి శ్రీదుర్గామణిమాల 939, కంచి హేమంత్ మనిసాయి 904, ఎంపిసి విభాగంలో మజహర్ జహ 893, లుటుకుర్తి బేబీదుర్గా ఎల్లేశ్వరి 886, సిఇసిలో కట్టదుర్గ 838, హెచ్ఇసిలో మహ్మద్ భారతి నూర్‌భాను 716, మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో టి.రూపస్వాతి 377, తిరుమాని శ్రీను 422 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ 74 మందికి 51 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

కార్టూ'నిజం'



తహశీల్దార్ కార్యాలయం కోసం ధర్నా

ప్రజాశక్తి - కొత్తపేట

తహశీల్దార్ కార్యాలయం భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని టిడిపి నాయకులు గురువారం నిరసన తెలిపారు. 1898లో నిర్మితమైన కొత్తపేట తహశీల్దార్ కార్యాలయం స్లాబ్ కూలి నాలుగేళ్లు కావొస్తోంది. అయినప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం దారుణమని వారన్నారు. 2018లో కూలిన స్లాబ్ పునర్నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం రూ.15 లక్షలు నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్లాబ్ నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. అంతేకాకుండా స్లాబు పైకప్పును తొలగించి కలప తదితర సామగ్రిని విక్రయించేశారన్నారు. ఇప్పటికైనా దీన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను,. బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధర్నాల రామకష్ణ ,బండారు సత్తిబాబు ముత్యాల బాబ్జి, గుబ్బల మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, ఎ.చంటిబాబు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి -రామచంద్రపురం

మండలంలోని శివల రైతు భరోసా కేంద్రంలో మండల అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ చేతుల మీదుగా రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటలు అయిన పిల్లి పెసర, జనుము, పెసలు సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు దేవి వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - మండపేట

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలగపూడిలోని వ్యవసాయ సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి చిరంజీవి చౌదరికి వినతి పత్రం అందజేశారు. జిఒ 36, 90ల ప్రకారం వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని, 2019 నాటి వేతన సవరణ, ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పిఎసిఎస్‌లకు ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని, సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని కోరారు. ఆయన వెంట సంఘం జనరల్ సెక్రటరీ కె.సత్యనారాయణ, కోశాధికారి పి.సత్యనారాయణ, కడప జిల్లా నాయకులు గంగరాజు తదితరులున్నారు.

వెంకటరామయ్య ఎన్నికపట్ల హర్షం

ప్రజాశక్తి - మండపేట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులుగా జెడ్.మేడపాడు వ్యవ సాయ పరపతి సంఘం సిఇఒ తోట వెంకటరామయ్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ద్వారపూడి, జెడ్. మేడపాడు గ్రామ సర్పంచులు ఈతకోట కిన్నెర, కంచర్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్మన్ దంతులూరి శ్రీరామవర్మ, మాజీ సర్పంచులు సంగిశెట్టి అమ్మన్న, ఎలుగుబంటి నాగేశ్వరరావు, పిడుగు శ్రీహరి, కంచర్ల రామచంద్రరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ఆలమూరు : మండలంలోని మడికి పంచాయతీ పరిధిలో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులు రూ.6.40 లక్షలతో నిర్మించిన ఆర్ఒ ప్లాంట్‌ను సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మీమౌనిక సమక్షంలో ఒఎన్‌జిసి అధికారులు గురువారం ప్రారంభించారు. అమలాపురం మరియమ్మ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, కరస్పాండెంట్ దేవరపల్లి శాంతికుమార్ సహకారంతో దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకు ఆర్ఒ ప్లాంట్ ద్వారా 2000 ఎల్‌పిహెచ్ కెపాసిటీతో తాగునీరు సరఫరా చేసే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి అధికారులు వి.శ్రీనివాస్ పి.వెంకట్రామన్, పివిఎస్.ప్రసాద్, యనమదల నాగేశ్వరరావు, కార్యదర్శి మోక్షాంజలి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలపై శిక్షణ

ప్రజాశక్తి - అంబాజీపేట

పాఠశాలల్లో సిబ్బంది పనితీరు మెరుగుపరచడమే కాకుండా లోటుపాట్లు తెలియకుండా సామాజిక తనిఖీ, పాఠశాల అభివద్ధికి తోడ్పడుతుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విద్యాశాఖ అధికారి జెవి.కనకదుర్గ అధ్యక్షతన సోషల్ ఆడిట్‌పై హెచ్ఎంలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. సూర్యలక్ష్మి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 29 లోగా పిఎంసిల సమావేశం నిర్వహించి యాప్‌లో పాఠశాల స్థితిగతులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఉర్దూ ఎఎంఒ సయ్యిద్‌మొయిన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల అకౌంటెంట్లు, ఎంఆర్‌సి అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణ వల్లే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటులో జాప్యం

ప్రజాశక్తి - కాట్రేనికోన

బలుసుతిప్పలో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికావడంతో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు జాప్యం జరుగుతుందని సర్పంచ్ మల్లాడి ఏడుకొండలుఆదినారాయణ తెలిపారు. జనసేన నాయకులు ఆరోపించినట్లుగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటులో విద్యుత్ శాఖ అధికారుల జాప్యం లేదన్నారు. 1983లో ఏర్పాటు చేసిన చిన్న ట్రాన్స్ ఫార్మర్ ఉందని, దాని స్థానంలో పెద్ద ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలం చాలడం లేదన్నారు. స్థలాన్ని జన సేన పార్టీకి చెందిన సంగాని ధర్మారావు అనే వ్యక్తి ఆక్రమించుకోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఆక్రమిత స్థలం ఖాళీ చేయాలని పంచాయతీలో తీర్మానం చేసి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. త్వరలోనే కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్నారు.

నేరాలు ఘోరాలు

అదనపు కట్నం కోసం వేధింపులు... ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

అదనపు కట్నం కోసం ఓ మహిళను వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. యానాం గుమ్మళ్ళ వీధికి చెందిన ఆకుల నాగాదేవిని అమలాపురం తన అత్తవారింట్లో అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని తెలిపారు. ఆమె తల్లిదండ్రులను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆకుల నాగాదేవి ఫిర్యాదు మేరకు భర్త గుండుమోగుల నాగబాబు, అత్త ఆదిలక్ష్మి, గొల్ల సూర్యకళ, గొల్ల దుర్గా ప్రసాద్, గుండుమోగుల సూర్యకాంతంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భర్త గుండుమోగుల నాగ బాబును అరెస్ట్ చేసి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

జగన్నాధపురం గ్రామంలో లారీ ఢీకొని ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన చందమాల రాజేంద్రప్రసాద్ (48) రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి బైకుపై వస్తుండగా జగన్నాధపురం బస్టాండ్ సమీపంలో జంగారెడ్డిగూడెం వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో రాజేంద్ర ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి-నిడదవోలు

శెట్టిపేట గ్రామంలో ఉన్న లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు నిడదవోలు టౌన్ ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. మతుని వయసు సుమారు 60 సంవత్సరాలు ఉండొచ్చని, వంటి మీద తెల్ల షర్టు, స్కార్ బొమ్మతో ఉన్న నిక్కరు ఉన్నాయని, ఎవరైనా గుర్తిస్తే 9440796660 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు.

ట్రైన్ కలెక్టర్ ప్రభాకర్‌జైన్‌కు వీడ్కోలు సత్కరిస్తున్న సిబ్బంది

ట్రైన్ కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇండిపెండెంట్ చార్జి తీసుకుని 27 రోజుల శిక్షణను పూర్తిచేసుకున్న ట్రైన్ కలెక్టర్ ప్రభర్ జైన్ ఐఎఎస్‌కు గురువారం సాయంత్రం మండల తహశీల్దార్ లక్ష్మీనరస కుమారి అధ్యక్షతన ఆయనను పూలమాలలు, దుశ్శాలువాలతో, మెమెంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆర్ శ్రీనివాసు, మండల ఆర్.ఐ రాజేష్, సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల పరిధిలో విఆర్ఓలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఎంఎల్ఏ అశోక్‌ను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్

ఎంఎల్ఏను కలిసిన కమిషనర్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం యానాం సమస్యలపై చర్చించారు. . డిజిటల్ క్యాంపైనింగ్ ద్వారా పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగం, పరిస రాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, సమ స్యలపై తక్షణ చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ ఎంఎల్ఏకు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ అశోక్ మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించారు.కార్యక్రమంలో మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఎఇ రామ ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని వినతి

స్థానిక అబ్దుల్ కలాం నగర్,మెట్ట గార్డెన్, బల్లియ గార్డెన్ తదితర వీధుల్లో డ్రైనేజ్, రోడ్డు విద్యుత్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు గురువారం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. దీనిపై ఎంఎల్ఏ అశోక్ సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని మట్ట సురేష్, మన్నే మురళి తెలిపారు.

ఆలయ నిర్మాణ ప్లాన్ ను వివరిస్తున్న మల్లాడి కృష్ణారావు

త్వరలో వెంకన్న ఆలయ నిర్మాణం

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, టిటిడి పాలకమండలి సభ్యులు మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ నిర్మాణం టిటిడి పర్యవేక్షణలో రెండు దశలుగా నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు టెండర్ పూర్తి చేసుకుందని శ్రీవారి కృప ద్వారా 3 కోట్లు, భక్తుల విరాళాలు నుండి రూ.2 కోట్ల 71 లక్షలు మొత్తంగా 5. 71 కోట్లు టిటిడికి జమ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ నట రాజన్ ఆధ్వర్యంలో 9 నెలల లోపు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని, వారం రోజుల్లో వర్క్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ దశ పూర్తి చేయడానికి మూడు కోట్ల రూపాయలు విరాళాల ద్వారా సేకరిస్తామన్నారు. సమావేశంలో మంచాల సత్యసాయి కుమార్, మల్లాడి శామ్యూల్, గుత్తుల రామారావు, కాపగంటి ఉమాశంకర్, కాదా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ అశోక్ ని కలిసిన రీజెన్సీ ప్రిన్సిపాల్

ఇంటర్ ఫలితాల్లో రీజెన్సీ విద్యార్థుల ప్రతిభ

యానాం పరిధిలోని రీజెన్సీ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో 463 మార్కులతో, ఎ.నివేత, బైపిసిలో 430 మార్కులతో ఎస్ జెస్సికాలు రీజియన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఇంటర్ సెకండియర్ బైపిసిలో 985 మార్కులతో టి తేజస్విని రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఆర్.ఉక్రామ్‌లల్, వి.శ్రావణి, దీపిక, తన్వే, గీతాంజలి, ప్రేతీక, ప్రియా, మిధిల, ఉదయ సాయి, పూర్ణిమ, కార్తిక్, హేమంతలు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను కలిసి సత్కరించారు. అనంతరం ఎంఎల్ఏ అశోక్ విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, అభినందించారు.

రీజియన్ టాపర్‌గా కామిశెట్టి వీరప్రదీప్తి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీసాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ లావణ్యా తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపిసిలో కామిశెట్టి వీర ప్రదీప్తి 986 మార్కులతో రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నల్లం నాగబాబు, డైరెక్టర్ నల్లం రాము, అధ్యాపకులు అభినందించారు.

డ్రైనేజీలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో ఆర్ఎఒ పర్యటన

డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆర్ఎఒ మునిస్వామి పర్యటించారు. మెట్టకూరు ఫిషర్మెన్ పేట, రమాకాంత నగర్ వాసులు డెంగీ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారని, చెత్తాచెదారంతో, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండటం వల్లే దోమలు పేరుకుపోయి డెంగీ వ్యాధి బారిన గ్రామస్తులు పడుతున్నారని ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయా గ్రామాల్లో ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, హెచ్ఆర్ స్క్వేర్ సంస్థ సభ్యులతో కలిసి అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఓల్డ్ ఏజ్ హెూమ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో బ్లీచింగ్, పొగ గొట్టం ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

సమాజమార్పులో సంపాదకుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

సమాజానికి మార్పునకు ఉపయోగ పడే వార్తలను అందించడంలో సంపాదకుల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ జెఎన్‌టియుకె ఉపకులపతి డాక్టర్ జివిఆర్ ప్రసాద్‌రాజు అన్నారు. క్యాంపస్ సెనేట్ హాలులో గురువారం ఎడిటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ లోగో ఆవిష్కరణ మహెూత్సవాన్ని విసి ప్రసాదరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ విలేకరులు సేకరించిన వార్తలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాహితానికి ఉపయోగపడే విధంగా మార్పు చేయడంలో పత్రిక సంపాదకుల పాత్ర చాలా కీలకమన్నారు. ఆవేశ పూరిత వార్తలు రాయవద్దని, ఆలోచన పూర్వకంగా రాసి మన్ననలను పొందాలని విసి సూచించారు. అనంతరం విసి ప్రసాద్‌రాజు సమక్షంలో ఎడిటర్స్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్ నాయకులు పురె శ్రీనాథ్, వల్లూరు నానాజీ, కే జయశ్రీను, శ్రీధర్ పితాని రాము, పిఎస్ఎం కృష్ణంరాజు, డి అంజిబాబు, పెంటపాటి చంద్రశేఖర్, ఎం.శివరామకృష్ణ, డి మోహన్, జి శోభన్‌బాబు, దుర్రాని, వర్మ, వి దుర్గారావు, వైసీపీ నాయకులు జె.రామశర్మలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించి సలహాలను తీసుకున్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాదరాజు

అధికార పార్టీ సత్కరించడం మంచి సంప్రదాయం

ఎంఎల్‌సి చిక్కాల

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎంఎల్‌సిగా పదవీ విరమణ చేయనున్న తనను అధికార పార్టీ తరపున మంత్రులు దాడిశెట్టి రాజా, సిదిరి అప్పలరాజు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, స్థానిక ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సత్కరించడం రాజకీయాలలో మంచి సంప్రదా యమని ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ఆనందం వ్యక్తం చేశారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ చిక్కాల రామచంద్రరావు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్‌పి సమావేశంలో చైర్ పర్సన్, జడ్‌పిటిసి సభ్యులు కూడా తనను సత్కరించడం అభినందనీయమని అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు త్రికరణ శుద్ధిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా మెలిగే ప్రజా సేవకుడు చిక్కాల రామచంద్రరావు అని అన్నారు. నియోజకవర్గంలో అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టడంతో తాళ్ళరేవు ఎంఎల్ఏగా ఐదుసార్లు, మంత్రిగా రెండుసార్లు సేవలు అందించారని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏదో చేయాలనే తపనతో పనిచేసిన నిరాడంబర రాజకీయ నేత చిక్కాల అని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయ నాయకులలో చిక్కాలది ఒక ప్రత్యేక స్థానమని అన్నారు. కార్యక్రమంలో రవిశంకర్ పట్నాయక్, చింతపల్లి సుబ్బారావు, ఓం నమశ్శివాయ, రేలంగి బాపిరాజు, డాక్టర్ శిరీష, అడబాల సత్యనారాయణ, పార్థసారథి, రాఘవరావు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి చిక్కాలను సన్మానిస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

వనమహెూత్సవంలో మొక్కలు నాటుతున్న దేవస్థానం అధికారులు

సత్య దేవుని మాన్యాల్లో వనమహోత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని మాన్యంలో దేవస్థాన అధికారులు వేల సంఖ్యలో మొక్కలు నాటి వనమహెూత్సవం నిర్వహించారు. గురువారం అన్నవరం జాతీయ రహదారి పక్కన సత్యదేవుని డిగ్రీ కళాశాల సమీపంలో భూముల్లో స్వామి నిత్య వైదిక పూజలకు అవసరమయ్యే మారేడు, జమ్మి, తులసి వంటి వివిధ రకాల సుమారు 500 మొక్కలు నాటించారు అదేవిధంగా త్వరలో 10 గ్రామాల్లో దేవస్థానం సంబంధించిన సుమారు 100 ఎకరాల భూముల్లో కూడా ఈ విధమైన మొక్కలు నాటించేందుకు ప్రణాళిక కూడా సిద్ధం చేస్తున్నామని ఇఒ ఆజాద్ స్పష్టం చేశారు

పైడా వింగ్స్ ప్రారంభిస్తున్న అతిథులు.

పైడా వింగ్స్ 2కె23 ప్రారంభం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పైడా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పైడావింగ్స్ 2కె.23 గురువారం సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ జె. రంగలక్ష్మి దేవి, చైతన్య విద్యా సంస్థల ఎజిఎం. ఎం.హరిప్రసాద్ లు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెగా టెక్నికల్, స్పోర్ట్స్, అండ్ కల్చరల్ ఫెస్ట్ రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జె. డి. రంగలక్ష్మి మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గ్రూప్స్ ప్రేపరషన్ కి సంబంధిచి సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీరామ్ దంపతులు అతిథులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్, డీన్ వీరభద్రరావు, రవీంద్రారెడ్డి, సూర్య ప్రకాష్, కేశవ్, సురేష్ ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, డిప్లొమా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినది

నా క్లయింట్, తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ కాపురస్తురాలు **మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి భార్య మన్నె హేమలత గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింట్ రి.స. నెంబర్ 669/2 లో పాలచర్ల గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లాలో గల భూమిని కొంతమంది రైతులతో కలిసి ఇండ్ల ప్లాట్లుగా విడదీసి, పాలచర్ల గ్రామపంచాయితీ ద్వారా డి. టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే డి.వి. 30-01-1992 సం॥ము తేదీన ఎల్.పి. నెంబర్: 37/93 రు, లే-అవుట్ ప్లాన్ ప్లాట్ నెంబర్: 35 ను, మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి వద్ద రిజిష్టర్ **దస్తావేజు నెంబర్ 10240 ఆఫ్ 2013, తేది: 04-12-2013** న, విక్రయము పొంది, రాజానగరం ఎస్.ఆర్.ఒ.లో రిజిష్టర్ చేయించుకున్న దస్తావేజును రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ నుండి దేవీచౌక్ సెంటర్‌కు సదరు దస్తావేజులు తీసుకుని జిరాక్స్ నిమిత్తం దివి. 24-04-2023 సం॥ము తేదీన ఉదయం సుమారు గం॥ 11.00 ని॥లకు మోటార్ సైకిల్‌పై వెనుక సీటులో కూర్చుని, సదరు దస్తావేజును తీసుకుని వెళ్ళుచుండగా మార్గ మధ్యలో సదరు దస్తావేజు పడిపోయినది. ఎంత వెదికిననూ నా క్లయింట్‌కు దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైననూ దొరికినచో నాకు వెంటనే తెలియజేయండి.

అల్లంకి రఘురామ్
అడ్వకేట్ & నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమండ్రి
సెల్: 9247465589

నిధుల్లేక గ్రామాభివృద్ధి శూన్యం

మండల సమావేశంలో కాండ్రకోట సర్పంచ్ ఆవేదన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా ప్రతినిధిగా గ్రామాభివద్ధికి పాటుపడాలని అనుకుంటున్నా పంచా యతీల్లో నిధులు లేవని గ్రామంలో అభివృద్ధి శూన్యమని ఈ పరిస్థితిలో గ్రామ స్వరాజ్యం ఎలా సాధ్యమవుతుందని కాండ్రకోట సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేక గ్రామ పరిధిలో అభివద్ధి పనులు చేయలేకపోతు న్నామన్నారు. ఇదివరకు చేసిన పనులకు కూడా బిల్లులు మంజూరు కావడం లేదన్నారు. అభివద్ధికి సంబంధించి మంజూరైన పలు పథకాల నిధులు వెంటనే మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంపూర్ణంగా తాగునీటినందించేందుకు ప్రారంభించిన జల జీవన్ మిషన్ పనులు నిలిచిపోవటంతో తమ గ్రామంలో తాగునీటి సమస్య ప్రారంభమైందన్నారు. వెంటనే ఈ పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి లు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య లేకుండా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో వివిధ శాఖల అధికారులు మండల పరిధిలో చేస్తున్న అభివద్ధి పనులను వివరించారు. సమావేశంలో ఎండిఒ కరక హిమ మహేశ్వరి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష, ఆర్డబ్ల్యూఎస్ జెఇ అప్పలరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీల కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో సేవలు అందించాలి

ప్రజాశక్తి - కాకినాడ

నర్సింగ్ వృత్తిలో ఉన్న మహిళలు సేవాభావంతో, ఆత్మస్థైర్యంతో సేవలు అందించాలని ఎంపి వంగా గీత అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా కాకినాడ అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఇన్ఫెక్షన్లు వాటి నివారణ, రోగి సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై నర్సింగ్ అవగాహనా సదస్సు డి కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ రోగులకు సేవలు అందించడంలో వైద్య సేవలలో నర్సులు ప్రధాన పాత్ర పోషిస్తారని కొనియాడారు. మహిళలుగా ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అపోలో సిఇఒ ఐ.వి.రమణ మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ కంట్రోల్, ప్రివెన్షన్, రోగి సంరక్షణ పద్ధతులు గురించి తెలియజేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమ న్నారు. అపోలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పిపి.ఛటర్జీ, డాక్టర్ జేసన్, ఇండియన్ అనస్తీషియల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎస్.చక్రరావు, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డా.ఏ ఎస్. కామేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్.రమేష్, నర్సింగ్ అండ్ మిడ్వైఫరీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి. వల్లి తదితరులు ప్రసంగించారు. అపోలో నర్సింగ్ డైరెక్టర్ కెప్టెన్ మధుకర్ రే, రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 500మంది

ఎంపి గీతను సత్కరిస్తున్న అపోలో డైరెక్టర్ మధుకర్ రే

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మేరీ రత్నం, భర్త: మోషే కు చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్: R-AP-VP-EA 194015. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మేరీ రత్నం
W/o. మోషే, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

In the Court of the Principal Senior Civil Judge, Kakinada

S.O.P. No. 6/2023

Between:

1. Balagam Satyanarayana, S/o. late Ramaswamy, age 58 yrs, D.No. 4-164, Ramalayam Street, Patha Gaigolupadu, Kakinada.
2. Balagam Venkata Ramana, S/o. late Ramaswamy, age 55 yrs, D.No. 9-245/3, Beside MDO Office, Ramanayyapeta, Kakinada.

...Petitioners

AND

Nil *...Respondents*

పై నెంబరు కేసులో పిటిషనర్లు పై నెంబరు కోర్టులో Sri Balagam Appalaraju గారు చనిపోయినందున అతని యొక్క State Bank of India, Ramachandrapuram Branch, S.B. A/C No. 30196454355 లో ఉన్నటువంటి Rs. 4,56,194-72/- (Rupees Four Lakhs, Fifty Six Thousand One Hundred and Ninety four and seventy two paisa) పై నెంబరు పిటిషనర్లకు ఇప్పించవలసిందిగా పై నెంబరు కోర్టులో వారి వారసులు సక్సేషన్ సర్టిఫికెట్ ఇప్పించమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములున్నచో **ది. 12-05-2023వ తేదీన పై నెంబరు కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.వి.భావన్నారాయణ, అడ్వకేట్
డో.నెం. 1-5-21, కొండయ్యపాలెం
కాకినాడ, సెల్: 9848294280

29న మండపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 29వ తేదీ శనివారం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదల చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాహశీల్దార్ ఐపి.శెట్టి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న 62 పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. మార్పు చేర్పులపై కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు సూర్యప్రకాష్, సుదర్శన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు కానూరు, కానూరు అగ్రహారం, నడుపల్లి, ఉసులుమర్రు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరి ఉండదని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, సత్తిబాబు, దోమ్మలపాటి మీనా ప్రియాంక, లోవరాజు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

50 మందికి దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 50 మందికి వైద్య సేవలందించారు. డాక్టర్ సత్యం రమేష్ బాబు, రాజమండ్రికి చెందిన శ్రీ సాయిరాం డెంటల్ ఆసుపత్రి నుంచి డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ శ్రీలేఖ రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వారిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుధాకర్ ఈర్పిన, పరిమి వెంకటకృష్ణ, వై.వెంకటనారాయణ, కాండ్రు సుబ్బారావు, సత్యం రామకృష్ణ, కాండ్రు విశ్వనాథం, పరిమి రవి, వాసు, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా సాయిబాబు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సూర్యారావుపేటకు చెందిన మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సూర్యారావుపేటలో జరిగిన మండల సమావేశంలో సంఘ కమిటీని ఎన్నుకున్నారు. సెక్రటరీగా గుత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా చెల్లబోయిన సింహాచలం, ట్రెజరర్ గా గుత్తుల విజయరాజు, జాయింట్ సెక్రటరీగా కుడిపూడి ధర్మరాజు, జాయింట్ ట్రెజరర్ గా గుత్తుల పవన్, గౌరవ సలహాదారులుగా యనమదల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బిజెపితో దోస్తీకి బాబు తహతహ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అధికారంలోకి వచ్చిన వెంటనే కర్ణాటక, తెలంగాణలో ముస్లిముల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపితో దోస్తీకి చేయి చాపి చంద్రబాబు నీచ రాజకీయానికి పాల్పడుతున్నారని వక్ఫ్ బోర్డ్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్ విమర్శించరాఉ. జాంపేటలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తన స్వార్థం కోసం ముస్లిం మైనార్టీల ప్రయోజనాలను పణంగా పెట్టడానికి ఎప్పుడూ వెనకాడరని, మతతత్వ బిజెపితో చెలిమి చేసేందుకు అర్రులు చాచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని చెప్పారు. తాను అధికారంలో ఉండగా మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోని చంద్రబాబు ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన సెక్యులర్ ముసుగును తొలగించి మతతత్వ నైజాన్ని బహిర్గతం చేసుకున్నారని దుయ్యబట్టారు.

జిల్లా జడ్జిగా సునీత గంధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా జడ్జిగా సునీత గంధం గురువారం జిల్లా కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిజిస్ట్రార్ విజిలెన్స్ విభాగం నుంచి ఇక్కడికి ఆమె బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించిన ప్రత్యూష కుమారి బదలీపై వెళ్లారు. నూతన జడ్జిని కలిసి అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

కడియం కూరగాయల మార్కెట్ వద్ద దొడ్డా శ్రీను జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దొడ్డా బాబి, దొడ్డా తాతాజీ గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ గిరజాల స్వామి నాయుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొన్నారు. గిరిజాల బాబు మాట్లాడుతూ దొడ్డా శ్రీను సమాజ సేవలో ముందుండేవారిని, వారి కుమారులు కూడా మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషం అన్నారు.

LAND FOR SALE

గురజనాపల్లి గ్రామం తాలూక ఉప్పలంక పంచాయతి ఏరియాలో **Survey No. 95/1 - 6679 Square yards** భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తికరమైన పార్టీలు మాత్రమే సంప్రదించవలెను.

సెల్: 7799479888

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మోషే, తండ్రి: తాతయ్య చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్ R-AP-VP-EA 194016. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మోషే
S/o. తాతయ్య, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.ఓ.సి. నెం. 84/2022-A1 ది.27-04-2023

బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన బురుగుంట చెరువు వద్ద మొదటి అంతస్తు నందు 1(SC), 5, 6, 7, 8 మున్సిపల్ పాత మార్కెట్ వద్ద మొదటి అంతస్తు నందు 1, 7 మరియు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా IDSMT వద్ద 4, 10, 25 (ST) షాపులకు గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది. 06-05-2023వ తేదీ శనివారం ఉదయం 11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం నందు పాల్గొనదలచిన వారు ప్రధమ ధరావత్తు మరియు వేల్యూషన్ ధృవపత్రములతో వేలం నందు పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనర్,** మండపేట పురపాలక సంఘం

పిటిషను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఐ.ఏ. 121/2021

ఓ.యస్. 164/2021

వాది/ పిటిషనర్: గోకిన శివబాబు

ప్రతివాదులు/ రెస్పాండెంట్లు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా

2వ ప్రతివాది/ 2వ రెస్పాండెంట్లు:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో ఇంజక్షన్ ఇప్పించమని పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు పిటిషను దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

దావా సమను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఓ.యస్. 164/2021

వాది: గోకిన శివబాబు

ప్రతివాదులు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా

2వ ప్రతివాది:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

In the Court of Honourable Principal Junior Civil Judge at Rajamahendravaram

O.S. No. 365/2022

Between:

State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by its Manager *...Plaintiff*

Vs

M/s. Siri Kirana & General Stores, Rep. by its Proprieties, Revu Madhavi, D.No. 68-8-3, Gandhipuram-4, Rajahmundry - 533103.

...Defendant

SUMMONS

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs. 1,48,994/- together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 01-05-2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017